రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ పరిస్థితులు : టిడిపి

కడప అర్బన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలన విధానాల కారణంగా రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీకి దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయని టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి అన్నారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.2.70 లక్షల కోట్లు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అప్పు రూ.2.40 లక్షల కోట్లు అన్నారు. జిఎస్‌డిపి రేషియో 32.57 శాతంగా ఉందని చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో 27 శాతంగా ఉండేదని తెలిపారు. దేశంలో ఎక్కువ అప్పు తీసుకువచ్చిన రాష్ట్రంగా ఎపి నిలిచిందని పేర్కొన్నారు. వైసిపి పాలన 5 సంవత్సరాలు పూర్తి అయ్యేలోపు రూ.10లక్షల కోట్లు అప్పు అవుతుందని చెప్పారు. సంక్షేమ పథకాల్లో భారీ కోతలు విధించారని తెలిపారు. కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని ప్రకటించాలని కోరారు. సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖలో ఉల్లంఘనలు

ఆఫ్తాల్మిక్‌లో 23 మంది బదిలీలకు నో

రెండేళ్లు నిండని వారికీ మ్యూచ్యువల్

స్పెషల్ చీఫ్ సెక్రటరీ పేరుతో మంత్రాంగం

వైద్య ఆరోగ్య శాఖ బదిలీ నిబంధనల ఉల్లంఘనలపై విమర్శల వర్షం కురుస్తోంది. ఈ నెల 20, 21, 22వ తేదీల్లో కడప నగరంలోని డిఎంహెచ్ఒ కార్యాలయంలో జోన్-4 పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు చెందిన ఉద్యోగులకు బదిలీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆర్‌డి కార్యాలయ ఉన్నతాధికారులు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇష్టానుసారంగా బదిలీలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఆఫ్తాల్మిక్ ఆఫీసర్స్ కేటగిరీ బదిలీలను ఇష్టానుసారంగా చేయడం చర్చనీయాంశంగా మారింది.



OFFICE OF THE DIRECTOR OF PUBLIC HEALTH & FAMILY WELFARE: A.P. GOLLAPUDI: VIJAYAWADA

Rc.No.10599/E4.B/2023 Dated:22-06-2023

Sub:-Estt – Sri.P.Obulesu, Paramedical Ophthalmic Officer,PHC, Madhavaram, YSR Kadapa Dist. and Sri.K.Lakshmikara Reddy, Paramedical Ophthalmic Officer, PHC, Thambillavaripalli, Annamayya Dist– Request for mutual transfer vice-versa – Certain instructions –Issued- Reg.

Ref:-1.Application dt.Nil of Sri.P.Obulesu, Paramedical Ophthalmic Officer, PHC, Madhavaram, YSR Kadapa Dist.
2. Application dt.Nil of Sri.K.Lakshmikara Reddy, Paramedical Ophthalmic Officer, PHC, Thambillavaripalli, Annamayya Dist..

***

The applications of Sri.P.Obulesu, Paramedical Ophthalmic Officer, PHC, Madhavaram, YSR Kadapa Dist, and Sri.K.Lakshmikara Reddy, Paramedical Ophthalmic Officer, PHC, Thambillavaripalli, Annamayya Dist, are herewith enclosed in which they have submitted their mutual transfer applications on family & Health problems to consider their mutual transfers. As per the oral instructions of the Special Chief Secretary to the government for HM&FW dept., mutual transfers of Paramedical cadre can be allowed.

Hence, the Regional Director of Medical & Health Services, Kadapa who is the competent/appointing authority, is requested to consider the request and issue necessary mutual transfer orders to Sri.P.Obulesu, Paramedical Ophthalmic Officer, PHC, Madhavaram, YSR Kadapa Dist, and Sri.K.Lakshmikara Reddy, Paramedical Ophthalmic Officer, PHC, Thambillavaripalli, Annamayya Dist. on mutual basis.

Sd/-Dr.V.Rami Reddy,
Director of Public Health & Family Welfare.

//t.c.f.b.o//

Superintendent.

To
The Regional Director of Medical & Health Services, Kadapa.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైద్య ఆరోగ్య శాఖ జోన్-4లోని 23 విభాగాల పరిధిలో సుమారు ఎనిమిది వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ నెల 20, 21, 22వ తేదీల్లో కడప రీజినల్ డైరెక్టర్ ప్రాంతీయ కార్యాలయంలో నాలుగు ఉమ్మడి కడప జిల్లాలకు చెందిన ఉద్యోగులకు బదిలీలు చేపట్టిన సంగతి తెలిసిందే. 700 మంది బదిలీలకు దరఖాస్తు చేసుకు న్నారు. వీరిలో 30 శాతం నిబంధన కింద రెండేళ్ల రిక్వెస్ట్, ఐదేళ్ల కాల పరిమితి కలిగిన ఉద్యోగుల పారామీటర్ల కింద 525 మంది బదిలీలకు అర్హులైె నట్లు సమాచారం. పాత ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని ఆఫ్తాల్మిక్ ఆఫీసర్లకు ఈనెల 21న కౌన్సెలింగ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఐదేళ్లు ఒకేచోట సర్వీస్ పూర్తి చేసిన ఆఫ్తాల్మిక్ ఆఫీసర్స్ 38 మంది బదిలీ కావాల్సి ఉండగా 15 మందిని మాత్రమే బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. కొంత మందిని యూనియన్ బేరర్‌లుగా రిటెన్షన్ చేయడం, మరికొందరిని కారణం చూపకుండానే రిటెన్షన్ చేసినట్లు సమాచారం. ఉద్యోగుల బదిలీ నిబంధనల ప్రకారం ఐదేళ్లు లాంగ్ స్టాండింగ్, రిక్వెస్ట్ బదిలీకి రెండేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులు అర్హులని తెలుస్తోంది. డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఉన్నతాధికారి బదిలీ నిబంధనల్ని ఉల్లంఘించి రెండేళ్లు పూర్తి చేయని ఇద్దరు పారా మెడికల్ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్లను మ్యూచ్యువల్ బేసిస్ కింద బదిలీ చేయాలని ఆదేశించడం గమనార్హం. రీజినల్ డైరెక్టర్ కడప జిల్లాలోని మాధ వరం పిహెచ్‌సి ఆఫ్తాల్మిక్ ఆఫీసర్‌ను అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు సమీపంలోని తంబిళ్లవారిపల్లికు, ఇక్కడ పనిచేస్తున్న ఆఫ్తాల్మిక్ ఆఫీసర్‌ను మాధవరం పిహెచ్‌సికి బదిలీ చేసినట్లు సమాచారం. వీరిద్దరి పేర్లు 15 మంది బదిలీ జాబితాలో కూడా లేకపోవడం గమనించాల్సిన అంశం. 2023 మే నెలా ఖరుతో మ్యూ చ్యువల్స్ బదిలీ జాబితాల జాబితాలో కూడా ఆఫ్తాల్మిక్ కేడర్ లేకపోవడం గమనార్హం. స్పెషల్ చీఫ్ సెక్రటరీ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యా మిలీ వెల్ఫేర్ మౌఖిక ఆదేశాల పేరుతో బదిలీ చేయడం ఉద్యోగ సంఘాల్లో చర్చ నడుస్తోంది. మ్యూచ్యువల్ బదిలీలు ముగిసినప్పటికీ సదరు ఆప్తా ల్మిక్ ఆఫీసర్స్ కోసం తెరుచుకోవడంలో మతలబేమిటనే అంశం చర్చనీయాంశంగా మారింది. దీనిపై సదరు రీజనల్ డైరెక్టర్‌ను ఫోన్‌లో పలు మార్లు సంప్రదించగా అందుబాటులోకి రాకపోవడం గమనార్హం.

పేదరికం విద్యకు ఆటంకం కాకూడదు

- ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యకు పేదరికం ఏ మాత్రం ఆటంకం కాకూడదనేదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సభాభావన్‌లో "జగనన్న అమ్మఒడి" పథకం 4వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో "అమ్మఒడి" లబ్ధిదారులైన 1,80,203 మంది విద్యార్థుల తల్లులకు మంజూరైన మూడవ ఏడాది లబ్ధి మొత్తం రూ.270,30,00,000ల మెగా చెక్కును ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబం, ఒక సమాజం ఏదైనా సరే వారి తలరాతను మార్చగలిగే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందన్నారు. నమ్మిన ముఖ్యమంత్రి విద్యా రంగంలో వినూత్నమైన మార్పులను తీసుకువచ్చారన్నారు. కలెక్టర్ వి.విజయ్ రామ రాజు మాట్లాడుతూ విద్యాదానం అనంతమైనదని, దానం చేస్తున్నకొద్దీ విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ప్రతి తల్లీ పాఠశాలల్లో పేరెంట్ మీటింగ్‌కు తప్పక హాజరుకావాలన్నారు. మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ ఒక తరాన్ని బాగు చేయాలంటే ఒక కుటుం బంలో అందరూ విద్యావం తులయితేనే సాధ్యమవుతుందని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న అమ్మఒడి పథకం ద్వారా పేద కుటుంబంలోని ప్రతి చిన్నారికి విద్య అందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ముఖ్యమంత్రి ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జెసి గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎపి సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ జి.రమణమ్మ, ఏపీ చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ డైరెక్టర్ లక్ష్మీదేవి, స్థానిక కార్పొరేటర్లు షఫీ, సూర్య నారాయణ, పాఠశాల విద్య ఆర్‌జెడి వెంకట కష్ణ, డిఇఒ రాఘవరెడ్డి, ఎస్.ఎస్.ఎ. పివో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ డిఇఒ రాజగోపాల్ రెడ్డి, విద్యాశాఖ ఎడి దేవరాజు, ఎంఇఒ నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సిఎం, మేయర్, ఎంఎల్‌సి

సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

ప్రజాశక్తి-కడప

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జులై మొదటి వారంలో నాలుగు రోజుల పాటు జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని, అధికారికంగా ఖరారు కావాల్సి ఉందని, ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ విజయ్ రామరాజు అన్నారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లపై ఎస్‌పి అన్బు రాజన్, జెసి జి.గణేష్ కుమార్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, డిఎఫ్ఒ సందీప్, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించామన్నారు. కడప, ఇడుపులపాయ, కొప్పర్తి, పులివెందుల, గండికోటలలో జరిగే ముఖ్యమంత్రి పర్య టనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా గట్టి ఏర్పాట్లు చేయా లని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్, బ్యారికేడింగ్ తదితర ఏర్పా ట్లను ఆర్అండ్‌బి అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు ఆర్‌డిఒలు ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకట రమణ, డిఆర్‌డిఎ పీడీ ఆనంద నాయక్, సిపిఒ వెంకట రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ మహేశ్వరరెడ్డి, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకట సుబ్బయ్య, డిపిఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

30న విద్యుత్ భవన్ వద్ద వామపక్షాల నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

అశాస్త్రీయమైన విద్యుత్ బిల్లులు వసూళ్లను నిరసిస్తూ ఈ నెల 30న వామపక్షాలు నిర్వహించే నిరసన జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి రామ్మోహన్ అధ్యక్షతన జిల్లాలోని వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ, సిపిఐ,ఆర్ఎస్పి, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ-1),సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ-2), ఫార్వర్డ్ బ్లాక్, సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) హాజరయ్యారు. సమావేశ నిర్ణయాలు సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ తెలిపారు. 2022 విద్యుత్ చట్టం కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో దొడ్డి దారిన ఆర్డినెన్స్ రూపంలో అప్రజాస్వామికంగా తెచ్చారని విమర్శించారు. ఈ బిల్లు సారాంశం కేంద్ర, రాష్ట్ర సర్కార్లు ఏ నెల ఖర్చు ఆ నెలలోనే ప్రజలపై భారాలు మోపి దోపిడీ చేయడయన్నారు. అసలు విద్యుత్ బిల్లు 18 శాతం అయితే, ఇతర చార్జీలు 82 శాతం సద్దుబాటు పేరుతో ప్రజల నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇది చాలాదంటూ, ప్రజల ఇండ్లలో టీవీలు, ఫ్రిజ్లు,ఏసీలు ఉంటే డెవలప్మెంట్ చార్జీల పేరుతో మరో 25 శాతం అదనంగా బిల్లులు వేస్తున్నారన్నారు. ఈ పద్ధతి పూర్తిగా అశాస్త్రీయమన్నారు. ప్రజాధనాన్ని పాలకులు అవినీతితో జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని పంపిణీ చేస్తున్నారని, ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలో భాగంగా ప్రత్యక్ష బిల్లుల కంటే పరోక్ష బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. రైతులకు ఉచిత కరెంటు అంటూనే, మరోవైపు స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై విద్యుత్ బిల్లుల భారాలు వేయబోతున్నారని తెలిపారు. విద్యుత్ భవన్ ఎదుట నిర్వహించే నిరసనలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ-1)జిల్లా కార్యదర్శి డబ్ల్యూ. రాము,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) జిల్లా కార్యదర్శి రమణయ్య, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి జయ వర్ధన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : ఎడిఎ

ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న ఎడిఎ

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఎరువులు, పురుగుమందులు స్టాక్ ఇన్వాయిస్‌లు, ధరల పట్టికలను క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పనిసరిగా రైతులకు బిల్లులు అందజేయాలని తెలిపారు. బిల్లులో రైతు పూర్తి పేరు, మొబైల్ నెంబరు, ఆధార్ నెంబరు పొందుపరచాలన్నారు. ఎంఆర్‌పి కంటే ఎక్కువకు అమ్మ రాదని, డేటు అయిపోయిన ఎరువులు పురుగు మందులు అమ్మ రాదని పేర్కొన్నారు. ఎంఆర్‌పి కన్నా ఎక్కువ తీసుకున్నచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి పాల్గొన్నారు.

రైతులకు కంది విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని రైతులకు కంది విత్తనాల మినీ కిట్లను పంపిణీ చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎల్ఆర్‌జి-52 రకం ఒక క్వింటాల్ మినీ కిట్లను అందజేశారు. ఒక్కొక్క మినీ కిట్ నాలుగు కిలోలు ఉంటుంది. వంద శాతం సబ్సిడీతో ఇచ్చారు. విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, ఎరసాని మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజు, ఎఒ కె.శ్రీదేవి పాల్గొన్నారు.

జీవన్‌కు ఎన్ఎస్‌యుఐతో సంబంధం లేదు

ప్రజాశక్తి - కడప

బద్వేల్ నియోజకవర్గానికి జీవన్ అనే వ్యక్తికి ఎన్ఎస్‌యుఐతో ఎటువంటి సంబంధం లేదని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తూ సంస్థకు చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. జీవన్‌పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఎస్‌సిలను కించపరిస్తే సహించం

మాట్లాడుతున్న వినోద్‌కుమార్

ప్రజాశక్తి - కడప

ఎస్సీలను తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వమూ ఎస్‌సిల అభ్యున్నతికి పాటుపడ లేదన్నారు. వైసిపిలో ముగ్గురికి మంత్రి పదవులు, డిప్యూటీ సిఎం పదవి, శాసన మండలి చైర్మన్ పదవి, ఎస్సీ కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చిన ఘణత జగన్మోహ న్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. సమావేశంలో వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరు జాషువా, దాసరి నరసింహ, స్వర్ణ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

బద్వేలు: విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఇఒ పిల్లి నాగరాజు, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ చంద్రహాసన్‌రెడ్డి అన్నారు. బుధవారం లక్ష్మీపాలెం ఎంపియుపి పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు బెంగళూరుకు చెందిన తిరుమల ట్రస్ట్ వారి సహకారంతో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజు, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు ఖాసింపీరా, పాల శ్రీనివాసులురెడ్డి, శ్రీనివాసులు, పి.అనురాధ, విజయశ్రీ, సంఘ సేవకులు పిడతల రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో విద్యా సామగ్రి దాత, ఉపాధ్యాయులు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న విసి సుధాకర్

డిగ్రీ పరీక్షా కేంద్రాల్లో వైవీయూ విసి తనిఖీ

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో ఈ నెల 23వ తేదీ నుంచి జరుగుతున్న డిగ్రీ పరీక్షలను విసి ఆచార్య చింతా సుధాకర్, పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వరరెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, శ్రీహరి డిగ్రీ కళాశాల, వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల, స్పిరిట్ డిగ్రీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. సౌకర్యాల గురించి ఆరా తీశారు. పరీక్ష కేంద్రంలోని వసతులను, మరుగుదొడ్లను గమనించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎలాంటి, అనుమానాలకు తావివ్వకూడదని పరీక్షా కేంద్రాల అధికారులకు సూచించారు. ఓబుల వారిపల్లి,ఒంటిమిట్ట, రాజంపేట,కోడూరు లో జరుగుతున్న డిగ్రీ పరీక్ష కేంద్రాలు పూర్వ రిజిస్టార్ ఆచార్య విజయ రాఘవ ప్రసాద్, పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ పరిధిలో 57 కేంద్రాలలో పరీక్షలు మొదలయ్యాయన్నారు. 42,300 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు.

శ్రీకాంత్‌రెడ్డిపై విమర్శలు అర్థరహితం

ప్రజాశక్తి-కడప

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డిని విమర్శించడం అర్థరహితమని వైఎస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నేతలు అసత్య ఆరోపణలు, పోస్టింగ్‌లు పెట్టడంతో రాజకీయంగా టిడిపి ఉనికి కోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంతసేపూ టిడిపి నేతలు దొడ్డి దారిన ఎలా అధికారంలోకి రావాలి, తప్పుడు ప్రచారాలతో నీచపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

గుంటూరు జిల్లాలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ - 2023 పోటీలలో కెఎస్ఆర్ఎం విద్యార్థులు ప్రతిభ కనబరచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి తెలిపారు. బుధవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ఇంటర్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ బాలుర విభాగంలో కళాశాల విద్యార్థులు సూర్యప్రకాస్, సాయి చరణ్, నాగేంద్ర కుమార్, రాఘవేంద్ర, వంశీకృష్ణ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ఉత్తమ ప్రదర్శనతో ప్రశంసా పత్రాలు అందుకున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులను కళాశాల ఎండి కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, పీడీ వంశీ నాయక్, నారాయణ, కెఎల్ఎం మహిళా కళాశాల పీడీ గంగాదేవి పాల్గొన్నారు.

క్రీడాకారులతో ప్రిన్సిపల్, పీడీలు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

10, 11న కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీల ధర్నా

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం జులై 10,11న నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ పిలుపు నిచ్చారు. బుధవారం కడప రూరల్ ప్రాజెక్టు ఎదుట అంగన్‌వాడిలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తూ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చిరు ఉద్యోగుల పట్ల సిఎం జగన్ కనికరం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని కోరారు. పనిభారం తగ్గించాలని, బిల్లులు, వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. కడప రూరల్ ప్రాజెక్ట్ ఎల్లటూరు సెక్టార్‌లో ఎపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీదేవి మాట్లాడుతూ ధర్నా జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. రెండు రోజుల ధర్నా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపిలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్న ఆర్‌ఎంపిల ప్రాథమిక చికిత్స కేంద్రాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నగ కార్యదర్శి డి.ఎం.ఓబులేసు డిమాండ్ చేశారు. బుధవారం డివైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఆర్‌ఎంపి కేంద్రాలు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయని తెలిపారు. ఆర్‌ఎంపి కేంద్రాల్లో నర్సులు, మెడికల్ స్టోర్లు నడుస్తున్నా వైద్య ఆరోగ్య అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీరితో లాలూచీ పడుతున్నారని చెప్పారు. తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర నాయకులు ఉదయ్ కుమార్, రఘు, పవన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దస్తగిరిరెడ్డి

దిగుమతులపై అదనపు సుంకం తగ్గింపు నష్టదాయకం

- ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

అమెరికా పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన దేశ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించే అనేక ఒప్పందాలపై సంతకాలు చేయడం చాలా అన్యాయమని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి అన్నారు. బుధవారం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బటానీలు, ఆపిల్, మెంతులతో సహా 8 వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై ప్రస్తుతం ఉన్న అదనపు సుంకాలను ఎత్తివేస్తామని ప్రకటించి సంతకాలు చేసి అమెరికాకు మోడీ సర్కార్ మోకరిల్లడం బాధకరని తెలిపారు. భారత్ తో పోలిస్తే అమెరికా రైతులకు అందే రాయితీలు చాలా ఎక్కువని చెప్పారు. వారు సాగు చేసే విస్తీర్ణం కూడా అధికమే పూర్తిస్థాయి యాంత్రీకరణ మూలాన సాగు ఖర్చులు కలిసి వస్తాయని పేర్కొన్నారు. అంత భారీ స్థాయిలో ఉత్పత్తిదారుల నుంచి వ్యవసాయ పంటలను ఇక్కడకు దిగుమతి చేయడం వలన దేశంలో సన్న కారు రైతులు ఆ పోటీలో నిలిచి గట్టెక్కలేరని చెప్పారు. తీవ్ర నష్టాలు చవిచూస్తారని చెప్పారు. దీనివల్ల దేశ వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకు పోతుందని ఆయన తెలిపారు. భారత్ నుంచి ఉక్కు అల్యూమినియం ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసేందుకు ప్రతిగా ఈ ఒప్పందానికి మోడీ సర్కార్ అంగీకరించినట్లు తెలుస్తుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపాలకష్ణయ్య పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి : ఒఎస్‌డి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలని ఒఎస్‌డి రఘునాథ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. ఈ నెల 26 నుంచి జులై 16 వరకు గుర్తింపు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి అందర్నీ పరీక్షించే అనుమానిత వ్యాధిగ్రస్తులను గుర్తించాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణైతే ఎండిటి ఉచిత చికిత్స అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి ఎయిడ్స్ అండ్ లెప్రసీ ఖాదర్ వలీ, ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దిన్, డెమో ఇన్‌ఛార్జ్ రమణమ్మ, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మనోహర్, జాన్సన్, పారామెడికల్ ఆఫీసర్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమస్యలకు తక్షణ పరిష్కారం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఖాజీపేట

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన మండలంలోని అప్పనపల్లి సచివాలయ పరిధి రంగాపురం, మల్లయ్య పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రంగాపురం ప్రజల కోరిక మేరకు అండర్ డ్రయినేజీ పనులను ప్రారంభించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎపి ఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపిపి అబూబకర్ సిద్దిక్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మున్వర్ హుస్సేన్ పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

ఆస్తిపన్నుకు వడ్డీ మినహాయింపు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలో ఆస్తి పన్నుకు సంబంధించి బకాయిని ఈనెలాఖరులోగా చెల్లిస్తే వడ్డీ ఉండదని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది అర్ధ సంవత్సరానికి సంబంధించి ఆస్తి పనులు బకాయి ఉంటే వెంటనే చెల్లించాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు అయ్యవారిపల్లె విద్యార్థులు

ప్రజాశక్తి - చాపాడు

సిద్ధవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి ఆత్యాపాత్య క్రీడాకారుల ఎంపికలో అయ్యవారిపల్లి విద్యార్థులు కిన్నెర శివ (9వ తరగతి), సుస్మిత, సమీరూన్‌బీ (7తరగతి) ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.గురప్ప తెలిపారు. వీరు జులై 1,3తేదీల్లో కాకినాడ జిల్లా తునిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. వీరికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యా యులు శివారెడ్డికి అభినందనలు తెలిపారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు అండర్-14 విభాగం పోటీలో రాణిస్తారని ఆశిస్తున్నామన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వార్డుల్లో పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని వైసిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కోరారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం ఆయన కమిషనర్ వివి నరసింహారెడ్డితో కలిసి 6వవార్డు బయమ్మతోటలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నివేదిత పాఠశాలను పరిశీలించారు. అనంతరం నూతన మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడానికి తెచ్చిన పూల మొక్కలను పరిశీలించారు. కార్యాలయంలో పచ్చదనానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కాంతమ్మ, కిషోర్, టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

యువత అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

యువత అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆకాంక్షించారు. స్థానిక సిబిఐటి కళాశాలలో బుధవారం నెహ్రూ యువ ఉత్సవ కేంద్రం ఆధ్వర్యంలో 'పంచ్ ప్రాణ్ ఆఫ్ అమృత్ కాల్' అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు యువత అన్ని రంగాల్లో ముందడుగు వేస్తోందన్నారు. పట్టణ ప్రాంతాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాయన్నారు. టెక్నాలజీలో యువత ముందడుగు వేయడంతో మన దేశం చాలా పురోగతిలో పయనిస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఈ యువ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారన్నారు. యువతకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి జిల్లా, రాష్ట్ర, కేంద్రస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, సాధన కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి, ఐడిపిఎస్ ప్రిన్సిపల్ రవీంద్రకుమార్, జిల్లా యువ కేంద్ర అధికారి మణికంఠ, యువత పాల్గొన్నారు.

నేత్రదానంతో మరొకరికి కంటిచూపు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వేల్పుల గ్రామానికి చెందిన కోడూరు యజ్ఞ శ్రీ మృతి చెందినా, చిన్నారి నేత్రాలు సజీవంగా ఉంటాయని పలువురు కొనియాడారు. మంగళవారం రాత్రి చిన్నారి చనిపోయింది. వెంటనే యజ్ఞశ్రీ తల్లిదండ్రులు నేత్ర దానానికి అంగీకరిస్తూ ప్రాంతీయ ఆసుపత్రి స్టాఫ్‌నర్స్ లత, నాక్ బిల్డింగ్ సీనియర్ డెమో రమేష్‌కు సమాచారమిచ్చారు. స్నేహిత అమృత హస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు, టెక్నీషి యన్ హరీష్ వేల్పుల గ్రామంలోని చిన్నారి ఇంటికెళ్లి పార్థీవదేహం నుంచి కార్ని యాలను సేకరించి హైదరాబాద్ డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. కార్యక్ర మంలో గ్రామపెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతాభినందనాలు తెలిపారు.

కార్నియాలను అందజేస్తున్న బంధువులు

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని కార్యనిర్వాహక అధికారి హరిసేవ నాయక్ సూచించారు. జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యుత్ వినియోగదారులకు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సూచనలు చేస్తామన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాలను జూలై 2వరకు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఎపి ఎస్‌పిడిసిఎల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది

కృష్ణా జలాలు జిల్లాకు తెచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే

పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - ముద్దనూరు

కృష్ణా జలాలను జిల్లాకు తెచ్చి రైతులకు సాగు, ప్రజలకు తాగునీరు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదేనని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కాండ్లోపల్లి గ్రామం వద్ద ఉన్న గాలేరు-నగరి ప్రధాన కాలువ నుండి ఆకుతోటపల్లి పెద్దచెరువు, ఉప్పలూరు చిన్న చెరువుకు ఎత్తిపోతల పథకం కింద నీటిని బుధవారం ఎంపీ, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి విడుదల చేశారు. అనంతరం ఉప్పలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఎంపీ మాట్లాడుతూ సాగు, తాగునీరు అందించి భూగర్భ జలాలను పెంచేందుకు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశామన్నారు. వైఎస్ హయాంలో పోతిరెడ్డిపాడులో 11వేల క్యూసెక్కుల నుండి 44వేల క్యూసెక్కుల నీరు పెంచారన్నారు. గాలేరు-నగరి కాలువ నుండి అవుకు, గండికోట జలాశయాలకు 4వేల క్యూసెక్కుల నుండి 22 వేల క్యూసెక్కుల నీరు పెంచినట్లు తెలిపారు. గండికోట ప్రాజెక్టులో ప్రస్తుతం 27 టిఎంసి నీరు నిల్వ ఉందన్నారు. ఉప్పలూరు చిన్న చెరువుకు పైపులైన్ గంగాదేవిపల్లి, మంగపట్నం గ్రామాల్లో పథకం ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రసిద్ధి గాంచిన ఈ గ్రామాలకు నీరు అందించేందుకు ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశామన్నారు. ఈ పథకం ద్వారా ఆరు చెరువులకు నీరు అందుతుందన్నారు. ఎంపీ సహాయ సహకారాలతో పథకాన్ని పూర్తి చేసినట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో వైసిపి పాలనలో జరిగిన అభివద్ధిని ప్రజలు గమనించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఇ మల్లిఖార్జున రెడ్డి, మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపిపి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ఉద్యాన సహాయకులు ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, వైసిపి నాయకులు డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి, నాయిబ్రాహ్మన సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, ఎంపిపి-1 రేణుక, మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, మండల సచివాలయం కన్వీనర్ సుమంత్ యాదవ్, వైస్ ఎంపిపి పుష్పలత, సర్పంచు జయరాం నాయుడు, డిఇ వాసుదేవరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

గాంధీజీ కలల్ని సాకారం చేస్తున్న సచివాలయాలు : ఎంపీ

జమ్మలమడుగు : గాంధీజీ కలలను సాకారం చేస్తూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను దేశ చరిత్రలోనే మొట్టమొదటిగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గొరిగినూరు గ్రామంలో నూతన సచివాలయాన్ని, ధర్మాపురం గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఎంపీ, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాల్లో నూతన సచివాలయ భవనాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటి వద్దకే చేర్చేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి తెచ్చారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేందుకు ఈ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను కాళ్లు అరిగేలా తిప్పేదన్నారు. టిడిపి మద్దతుదారులకే సంక్షేమ పథకాలు అందేవని పేర్కొన్నారు. ధర్మాపురం ప్రజలకు వైఎస్ఆర్ వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గొరిగినూరు సర్పంచు పందింటి మత్తయ్య, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, జడ్‌పిటిసి అశ్విని, ఎంపిపి హరిత, మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైసిపి పట్టణాధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు బోనం సురేష్, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

మురుగు కాలువలను తలపిస్తున్న రోడ్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

ఎక్కడైనా మురుగు కాలువలో డ్రయినేజీ నీరు పారుతుంది.. కానీ ప్రొద్దుటూరు పట్టణంలో మాత్రం మురుగునీరు రోడ్లపై పారుతోంది. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మురికి కాలువలో నీరు నిలిచిపోయింది. కాలువ వ్యర్థాలతో పూడిపోయింది. దీంతో మురుగునీరు కాలువలో ప్రవహించక రోడ్డుపైకి వస్తోంది. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. ఇలా రోడ్లు ఉండడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపరిశుభ్రతతో దోమలు వృద్ధి చెంది జబ్బులు వస్తాయని పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

వైఎస్ఆర్ కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి - ముద్దనూరు

వైసిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని తిమ్మాపురం గ్రామం వైఎస్ఆర్ కాలనీలో ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి ముని రాజారెడ్డి సహకారాలతో సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1992లో ఎంపీగా ఉన్న సమయంలో వైఎస్ఆర్ కాలనీ ప్రారంభించారన్నారు. అనంతరం 30 ఏళ్ల తర్వాత ఆయన కుమా రుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేశారన్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగా ఏర్పాటు చేసిన సిసి రోడ్డు

అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన ఎరువులను ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంచామని ఎఒ మ్యాగీ తెలిపారు. ప్రస్తుతం అన్ని ఆర్‌బికెల్లో యూ రియా, ఫాస్పేట్ అందు బాటులో ఉంచారు. ప్రతి ఆర్‌బికెకు 10 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉంచామన్నారు. అయ్యవారిపల్లి, తిమ్మాయిపల్లి, రాజువారిపేట, సీతారామపురం, చాపాడు, ఖాదరపల్లి గ్రామాల పరిధిలో వరినారు సాగు చేస్తున్నారు. సీతారామాపురం, శ్రీరాములపేట, కుచ్చుపాప గ్రామాల పరిధిలో పసుపు పంటను సాగు చేపడుతున్నారు. రైతులకు ప్రస్తుతం అధికంగా యూరియా అవసరం ఉండడంతో రైతులకు అందుబాటులో ఉంచారు. కావలసిన రైతులు ఆధార్ కార్డుతో ఆర్‌బికెలను సంప్రదించాలని ఎఒ సూచించారు.

చాపాడు ఆర్‌బికెలో ఉన్న యూరియా బస్తాలు

ఆ నాలుగున్నర గంటలే కీలకం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఏ వ్యక్తికయినా పక్షవాతం సోకిన లక్షణాలు కనిపించిన వెంటనే నాలుగున్నర గంటల సమయం అతికీలకమని, ఆ సమయంలో వైద్యుడిని సంప్రదించి ప్రత్యేక చికిత్స అందిస్తే మేలు జరుగుతుందని ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ ఆర్.హరికిషోర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. బిపి ఎక్కువయిపోయి మెదడు రక్తనాళాల్లో రక్తస్రావం జరగడం వల్ల కానీ, రక్తనాళాల్లో రక్తం గడ్డ కట్టడం వల్ల కానీ పక్షవాతం సోకుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన వెంటనే మెదటి నాలుగున్నరగంట అతికీలకమన్నారు. ఈ నాలుగున్నర గంటలోపు వ్యాధిసోకిన వ్యక్తికి త్రొంబోలసిస్ అనే ప్రత్యేక సూదిమందు వాడాలన్నారు. ఇలా వేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతుడవుతాడని డాక్టర్ అన్నారు. మద్యపానం, ధూమపానం, అధికరక్తపోటు, మధుమేహం, కొవ్వు (కొల్లెస్ట్రాల్) కారణాలతో పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ అన్నారు. బి ఫాస్ట్ (బిఇఎఎఎస్‌టి)ను ఎప్పుడూ గమనంలో ఉంచుకోవాలన్నారు. బాలెన్స్ (బి), ఐస్(ఇ), ఫేస్(ఎఫ్),ఆర్మ్(ఎ), స్పీచ్ (ఎస్), టైమ్(టి) వీటిలో ఏది క్రమం తప్పి కదలికలున్నా వెంటనే వైద్యుడిని సంప్రదించి సరైన చికిత్స చేయించుకోగలిగితే నయమవుతుందన్నారు. అతిగా పని చేయడం, పోషకాహార లేమి, నిద్రలేమి, అధికవత్తిడి, ధూమ, మద్యపానాల వల్ల, సరైన పద్ధతిలో పడుకోకపోవడం వల్ల, అవసరమైనంత వ్యాయామం లేకపోవడం వల్ల మెడనొప్పి, నడుం నొప్పి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రమదాలు జరిగినప్పుడు తలకు దెబ్బతగిలితే వెంటనే స్పందించాలన్నారు. తలకు దెబ్బతగిలిన సమయంలో వాంతులు రావడం, తలనొప్పి, తల తిరిగినట్లుండడం, ఒకచేయి, ఒకకాలు పని చేయకపోవడం ప్రమాద హెచ్చరికలుగా భావించాలన్నారు. 45 ఏళ్లు దాటిన అనంతరం నిద్రించే సమయంలో తలదిండు వాడకపోవడం ఉత్తమమన్నారు. ప్రస్తుత వాతావరణంలో మార్పుల వల్ల, మారిన ఆహారపు, జీవనవిధానం వల్ల మనిషి తన ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు చైతన్యం అవుతుండాలని సూచించారు. అలా ఉండగలిగితే ఆరోగ్యంగా జీవించగలడని డాక్టర్ హరికిషోర్‌రెడ్డి వివరించారు.

ప్రముఖ న్యూరోసర్జన్ ఆర్.హరికిషోర్‌రెడ్డి

విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు అందజేసిన దుర్గాప్రసాద్

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - కడప

ఆల్ ఇండియా స్కూల్ క్విజ్ - ఆర్‌బిఐలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు బహుమతులను బుధవారం లీడ్ బ్యాంకు మేనేజర్ దుర్గాప్రసాద్ అందజేశారు. జీ -20 సదస్సులో భాగంగా భారతీయ రిజర్వు బ్యాంక్-ఆల్ ఇండియా క్విజ్ ఫర్ స్కూల్ చిల్డ్రన్స్ అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అవగాహన కల్పించడమేనని దుర్గాప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈనెల 21న మండలస్థాయి పాఠశాల క్విజ్ నిర్వహించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు బుధవారం లీడ్ బ్యాంక్ కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీ పరీక్షలు ప్రభుత్వ బాలికల హైస్కూల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో జడ్పీహెచ్ఎస్ నల్లింగాయపల్లె, కమలాపురం మండలం విద్యార్థులు మొదటి స్థానాన్ని గెలుపొందారు. మొదటి మూడు స్థానాల విద్యార్థులకు నగదు బహుమతి, ధ్రువ పత్రాలు అందజేశారు. జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన స్కూల్ విద్యార్థులు జులై 14న విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొంటారని దుర్గాప్రసాద్ తెలిపారు.

బౌల్స్ పోటీల్లో విజేతగా ఎపి జట్టు

- పోరుమామిళ్ళ బాలిక సుహానాకు బంగారు పతకం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల : హైదరాబాద్‌లో జరిగిన ఐదో జాతీయ స్థాయి బౌల్స్ పోటీలో బౌల్స్ టీమ్ మేనేజర్ పోరుమామిళ్ళ వాసి షకీలా బేగం ఆధ్వర్యంలో కడప క్రీడాకారులు ఎపి తరపున ఆడి ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. పట్టణంలోని బెస్తవీధికి చెందిన సుహానా క్రీడాకారిణి పాల్గొన్నారు. విజేతలకు బౌల్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గుజరాత్ మాజీ క్రీడా మంత్రి గిరీష్‌చంద్ర పవార్, బౌల్స్ పెడరేషన్ జాతీయ కార్యదర్శి భరత్ చౌహన్, తెలంగాణ కార్యదర్శి డాక్టర్ వంశీధర్ నల్లి, ఎపి కార్యదర్శి ఇస్మాయిల్ బాషా బహుమతులు అందజేశారు.

ప్రొద్దుటూరులో శాంతిభద్రతలు కరువు

ప్రజాశక్తి - కడప అర్బన్: రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రొద్దుటూరులో శాంతి భద్రతలు కరువయ్యాయని ప్రొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ వైసిపి ఆదీనంలోకి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో 1,2 సంఘటనలు మినహా ఎలాంటి సంఘటనలు లేవన్నారు. వైసిపి పాలనలో రోజూ హత్యలు, మానభంగాలు, దాడులు, కిడ్నాప్‌లు నమోదవుతున్నాయని చెప్పారు. డిజిపి, డిఐజి, ఎస్‌పికి తెలియజేస్తున్నాం ప్రొద్దుటూరులో కూడా కడప లాంటి హత్యలు నమోదు అవుతాయని తెలిపారు. అక్రమాలను అడ్డుకుంటే ట్రాక్టర్లతో ఢీకొట్టి చంపేస్తున్నారన్నారు. సిసి కెమెరాలు పని చేయడం లేదన్నారు. సబ్ రిజిస్ట్రార్, తహశీల్దారు, పోలీస్ శాఖలు పెట్రేగిపోతున్నాయని ఆరోపించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేస్ జిల్లాకు వచ్చి వెళ్లాక హత్య జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించడం సరికాదన్నారు. టిడిపి హత్యా రాజకీయాలను ఎన్నడూ ప్రోత్సహించదని తెలిపారు.

ఖైదీలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు సబ్ జైల్‌లో బుధవారం ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు స్థానిక ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా తెలిపారు. ఖైదీలకు దీర్ఘకాలిక వ్యాధులపై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా రఫిక్‌పాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కారాగారంలో ఉన్న ఖైదీలందరికీ హెపటైటిస్ బి,సి హెచ్ఐవి, టిబి వ్యాధులకు రక్త నమూనాలు సేకరించామన్నారు. ఐసిటిసి కౌన్సిలర్ వి.ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ ఖైదీల్లో వ్యాధి నిర్ధారణతో వారికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జైలు సూపరింటెండెంట్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఖైదీల సంక్షేమంలో భాగంగా వైద్య పరీక్షలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రామచంద్ర, జైలు సిబ్బంది పాల్గొన్నారు..

ఖైదీలకు అవగాహన కల్పిస్తున్న రఫిక్‌పాషా

నిరుద్యోగ యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలో ఉన్న నిరుద్యోగ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణనిస్తున్నట్లు బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాలు ఉన్న యువకులకు సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ఫ్రెండ్స్ గ్రూపు సహకారంతో బిఎన్ఆర్ టెక్నికల్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 30 రోజులపాటు డ్రైవింగ్ శిక్షణ ఉంటుందన్నారు. డ్రైవింగ్‌లో మెళకువలు నేర్పించేందుకు 15 రోజులపాటు థియరీ క్లాసులు నిర్వహి స్తామన్నారు. అసక్తిగల యువకులు జూలై 5లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాలకు 87900 14146 నంబర్‌ను సం ప్రదించాలని సూచించారు.

'జగనన్న సురక్ష' విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ కోరారు. బుధవారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించవలసిన చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి గైర్హాజరయ్యారు. కేవలం 6మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన 17మంది కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకాలేదు. ఈ సందర్భంగా కమిషనర్ జగనన్న సురక్ష నిర్వహణ గురించి చర్చించి, షెడ్యూల్‌ను విడుదల చేశారు. జులై 1న ఒకటవ సచివాలయం, 3న 2వ సచివాలయం, 5న 3వ సచివాలయం, 7న 4వ సచివాలయం, 10న 5వ సచివాలయం, 12న 6వ సచివాలయం, 14న 7వ సచివాలయం, 17న 8వ సచివాలయం, 19న 9వ సచివాలయంలో నిర్వహించేలా కౌన్సిలర్లు తీర్మానించారు. సమావేశంలో ఆర్ఒ గంగిరెడ్డి, ఎఇ సురేష్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దోమల నివారణ చర్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఖాజీపేట, అప్పనపల్లె, సుంకేసులలో ఉన్న బిసి, మోడల్ స్కూల్, బాలికల హాస్టల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్, కెజిబివిలో కడప సబ్ యూనిట్ అధికారి కె.లక్షుమయ్య ఆధ్వర్యంలో డిడిటి మందును పిచికారీ చేశారు. సెలవులనంతరం హాస్టల్స్ ప్రారంభం కావడంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, ఆయా హాస్టల్స్ వార్డెన్స్, హెల్త్ అసిస్టెంట్ విజయ్‌భాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

లింగాల : మండల కేంద్రమైన లింగాల వసతి గృహాల్లో బుధవారం దోమల నివారణకు డిడిటి మందును పిచికారి చేశామని పులివెందుల మలేరియా యూనిట్ అధి కారి సిద్దయ్య తెలిపారు. జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు లింగాలలో ఉన్న ఎస్‌సి, బిసి వసతిగృహాల్లో మందు స్ప్రే చేశామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

లింగాల : మందు స్ప్రే చేయిస్తున్న వైద్య సిబ్బంది

అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు

- మున్సిపల్ అధికారులను నిలదీసిన కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాషా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు: తన వార్డులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరు నెలలుగా చెబుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాషా మున్సిపల్ అధికారులను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అనుమతలు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీరాములపేటలోని 9/222లో 2019లో రెసిడెన్షియల్‌గా అనుతులు తీసుకొని కమర్షియల్ భవనం నిర్మించారన్నారు. ఇంత పెద్దభవనం నిర్మిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఫొటోను ప్రదర్శించారు. రెండింతలు పన్ను కట్టిస్తున్నామని కమిషనర్ చెప్పడం సంతృప్తికరంగా లేదన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం ముఖ్యం కాదని, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండడం విధి అన్నారు. మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చట్టాలను బేఖాతరు చేస్తున్నారన్నాని ఆరోపించారు. కౌన్సిలర్ ఓబులరెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలపై గతంలో తాను కూడా ఫిర్యాదు చేశానని గుర్తుచేస్తూ పూర్తిస్థాయి సమాచారాన్ని వచ్చే కౌన్సిల్ సమావేశంలో ఇవ్వాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులుపాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోండి

ప్రజాశక్తి - కడప అర్బన్: వాలంటీర్లు సేవా దృక్పథాన్ని అలవాటుగా మార్చుకోవాలని వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.రఘునాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్-4 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో వాలంటీర్లు శ్రమదానం చేశారు. పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా క్యాంపస్‌లోని సివి రామన్ బ్లాక్‌లోని కార్ షెడ్ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లను ప్రిన్సిపల్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త డాక్టర్ వెంకటరామిరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

ప్రజాశక్తి - కడప: బక్రీద్ సందర్భంగా గురువారం విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలకు సెలవు లేదని, పనిచేస్తాయని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్.రమణ తెలి పారు. వినియోగదారులకు అందుబాటులో ఉండేలా జిల్లా పరిధిలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యుత్‌ఛార్జీలు వసూలు కేంద్రాలు యధావిధిగా పని చేస్తాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు గమనించాలని, బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

ఆర్.ఓ.సి.నెం.1882/2019-ఇ1 తేది:28.06.2023

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు నోటీసు నెం.26 to 30 / 2023-24 / E1, dt.28.06.2023 and 203 & 204/ 2022-23 / E1, dt.04.04.2023 (6th Call) dt. 28.06.2023

ప్రొద్దుటూరు పురపాలక సంఘము - 15 ఆర్థిక సంఘ నిధులు 2021-22 (1 & 2వ విడతలు) క్రింద రూ.58.30 లక్షలతో 2 పనులు మరియు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల క్రింద రూ.28.91 లక్షలతో 5 పనులు మొత్తం వెరశి 7 పనులకు రూ.87.21 లక్షలతో పనులు చేపట్టుటకు అర్హులైన వారి నుండి టెండర్లు ఆన్‌లైన్‌లో పిలువడమైనది. షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 30.06.2023 ఉ॥10.00 గంటల నుండి, షెడ్యూలు డౌన్‌లోడింగ్ ఆఖరు తేది: 07.07.2023 మ॥3.00 గంటల వరకు, షెడ్యూలు స్వీకరించుటకు ఆఖరు తేది: 07.07.2023 మ॥ 3.30 గంటల వరకు అర్హత ప్రమాణాలు, నిమమ నిబంధనలు తదుపరి వివరములు కొరకు www.apeprocurement.gov.in నందు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు ప్లేస్‌లో పొందవచ్చును.

కాంటాక్ట్ సెల్ నెం.9849908181-మునిసిపల్ ఇంజనీరు, ప్రొద్దుటూరు మునిసిపాలిటీ ఆఫీసు ఫోన్ నెం. 08564 -251047- ప్రొద్దుటూరు మునిసిపాలిటీ, ప్రొద్దుటూరు.

కమీషనరు, ప్రొద్దుటూరు పురపాలక సంఘము